క్లుప్తంగా

కేసీఆర్‌ను కలిసిన ఎస్‌బీఐటీ కరస్పాండెంట్ దంపతులు


కేసీఆర్‌తో ధాత్రి, శ్రీచైతన్య, కృష్ణ, కవిత

ఖమ్మంసహకారనగర్: ఖమ్మంలోని ఎస్‌బీఐటీ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ జి.ధాత్రి – శ్రీచైతన్య వివాహం ఇటీవల జరగగా, దంపతులను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బుధవారం హైదరాబాద్‌లో ఆశీర్వదించారు. ఎస్‌బీఐటీ చైర్మన్ గుండాల కృష్ణ – కవిత, ధాత్రి – శ్రీచైతన్య దంపతులకు కేసీఆర్ పట్టువస్త్రాలు బహూకరించారు. ఆ తర్వాత ఎమ్మెల్సీ కవిత జన్మదినం సందర్భంగా హైదరాబాద్‌లో ఆమెను మర్యాదపూర్వకంగా కలవగా ఆమె సైతం శుభాకాంక్షలు తెలిపారు.

20న హక్కుల గర్జన సభ

ఖమ్మంమయూరిసెంటర్: తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 20న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గిరిజన హక్కుల గర్జన సభ జరుగుతుందని, వేలాది మంది గిరిజనులు పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు. బుధవారం సుందరయ్య భవన్ జరిగిన గిరిజన సంఘం జిల్లా ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూక్యా కృష్ణ, మూడ్ గన్యానాయక్, బానోతు బస్సీలాల్, భూక్యా నాగేశ్వరరావు, గుగులోత్ బాలునాయక్, ధర్మ, రవితేజ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కరించాలి

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో మంచి నీటి సమస్య తీవ్రంగా ఉందని, వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండీ సలాం డిమాండ్ చేశారు. నగరంలో ప్రజలు మంచి నీటి కోసం పడుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ అసిస్టెంట్ కమిషనర్‌కు సీపీఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యానాలి సాంబశివారెడ్డి, నూనె శశిధర్, జ్వాలా నర్సింహారావు, ఎండీ రెహమాన్, ఎస్‌కె దానా, డి.శేఖర్, రెహమాన్, ముజాహిద్, వి.రమణ, కరీం పాల్గొన్నారు.

ఖాళీ బిందెలతో నిరసన

ఖమ్మంమయూరిసెంటర్: డివిజన్‌లో 10 రోజులుగా మున్సిపల్ నీటి సరఫరా నిలిచిపోయిందని ఆరోపిస్తూ 25వ డివిజన్ వాసులు బుధవారం బిందెలతో రోడ్డెక్కారు. గాంధీ పార్క్ ప్రాంతం వద్ద డివిజన్ ప్రజలు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. తాగునీరు లేక సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, నీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

తాగునీరు అందించాలి..

కామేపల్లి: గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడి ప్రాంతాలను గుర్తించి, అక్కడ తాగునీటి సౌకర్యాలు మెరుగుపరచాలని డీఎల్‌పీఓ కీర్తి ప్రభాకర్ అన్నారు. బుధవారం మండలంలోని కొమ్మినేపల్లి, ముచ్చర్ల, కామేపల్లి గ్రామ పంచాయతీలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి మాట్లాడారు. దెబ్బతిన్న బోర్లను తక్షణమే బాగుచేసి ప్రజలకు తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాటం

ఖమ్మంరూరల్: బీజేపీ అవలంబిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పీఓడబ్ల్యూ రాష్ట్ర కోశాధికారి టి.ఝాన్సీలక్ష్మి పిలుపునిచ్చారు. మండలంలోని ఎం.వెంకటాయపాలెంలో జరిగిన పీఓడబ్ల్యూ పాలేరు డివిజన్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. మనువాదాన్ని, మతోన్మాదాన్ని మరింతగా బలోపేతం చేస్తున్న మోదీ పాలనకు చరమగీతం పాడాలని కోరారు. దేశంలోని మణిపూర్‌లో జరిగిన ఘటన ఎంతో అమానవీయమని, అయినా కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని పేర్కొన్నారు. సమావేశంలో గోకినపల్లి సరోజిని పాల్గొన్నారు.

కుటుంబాలకు పరామర్శ

కామేపల్లి: మండలంలోని టేకులతండా, గుడిపేపల్లి గ్రామానికి చెందిన లకావత్ రాధాకృష్ణనాయక్, భట్టు మంగీ ఇటీవల మృతి చెందగా బుధవారం డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ వారి కుటుంబాలను పరామర్శించారు. భట్టు శంకర్, మేకల మల్లికార్జున్‌రావు, బానోత్ నరసింహనాయక్, భూక్యా నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాద్, రాయల ఉపేందర్, భట్టు నాను, గోపి, రమేశ్, శ్రీను, వీరభద్రం, రాంబాబు, సక్కుబాయి, రాము పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	ప్రేమలు
వినోద	గామీ
సాయిరాం	ఆపరేషన్ వాలంటైన్
ఆదిత్య(కేపీఎస్)	సైతాన్
శ్రీనివాస	భీమా
సుందర్	హను–మాన్

– ఖమ్మంవ్యవసాయం

హైలెవల్ బ్రిడ్జి నిర్మిస్తేనే..

- వర్షం వస్తే పొంగిపొర్లుతున్న పాసేకల్ బుగ్గవాగు
- ఏటా సీజన్‌లో లింగాల – దోర్నకల్ మధ్య రాకపోకలకు బ్రేక్
- లోలెవల్ బ్రిడ్జి స్థానంలో హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని విన్నపాలు
- ఈ ప్రభుత్వమైనా పట్టించుకోవాలని ప్రజల వినతి


బుగ్గవాగుపై వరదతో రాకపోకలు నిలిపేసిన పోలీసులు (ఫైల్)

కామేపల్లి: వానాకాలంలో వర్షం వస్తే చాలు ఆ వాగు పొంగిపొర్లుతుంది. దీంతో సుమారు పది గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. ఈ సమస్య ఏళ్లుగా ఉన్నా ఏ ప్రభుత్వమూ పట్టించుకోవడం లేదు. ఆయా గ్రామాల ప్రజలు ఎన్నిమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులకు విన్నవించినా ఫలితం కానరాలేదు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంపై దృష్టి సారించలేదు. తాజాగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వమైనా వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి తమ సమస్య తీర్చాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

వర్షం వస్తే అంతే..

పాసేకల్ బుగ్గవాగుపై ప్రస్తుతం లోలెవల్ బ్రిడ్జి ఉంది. దీంతో వానాకాలంలో భారీ వర్షాలు కురిసినప్పుడల్లా బ్రిడ్జిపై నుంచి వరద ప్రవహించడం ఏటా జరుగుతూనే ఉంది. ఫలితంగా లింగాల – దోర్నకల్ మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయి. దీంతో ప్రజలు ఇతర మార్గాల ద్వారా చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని ఎంతో కాలంగా కోరుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం ఎండాకాలంలో ఇక్కడ నీరు తగ్గుముఖం పట్టినందున మళ్లీ వర్షాలు వచ్చేలోగా పాసేకల్ బుగ్గవాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించి తాము ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

బ్రిడ్జి నిర్మిస్తేనే పరిష్కారం..



పాసేకల్ బుగ్గవాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మిస్తేనే సమస్య పరిష్కారమవుతుంది. గత ప్రభుత్వానికి విన్నవించినా ఫలితం లేదు. ఈ ప్రభుత్వమైనా సమస్య పరిష్కారానికి కృషి చేసి బ్రిడ్జి నిర్మిస్తే ఏళ్లుగా మేం ఎదుర్కొంటున్న సమస్య తీరుతుంది.

–కుర్ర రమేశ్, పాసేకల్

రాకపోకలకు అంతరాయం



ప్రతి ఏడాది వానాకాలంలో లింగాల – దోర్నకల్ మధ్య రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. భారీ వర్షం కురిసినప్పుడల్లా లోలెవల్ బ్రిడ్జి పైనుంచి వరద ప్రవహిస్తుంది. హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపడితేనే రాకపోకలు సాఫీగా సాగే అవకాశముంటుంది.

–వల్లభనేని అశోక్, పాసేకల్

మంత్రుల దృష్టికి తీసుకెళ్తాం..



బుగ్గవాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం కోసం మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే కనకయ్య దృష్టికి తీసుకెళ్తాం. వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులను వివరించి హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని కోరతాం.

–గింజల నరసింహారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

భారీ బకాయిలపై దృష్టి పెట్టండి..


రికార్డులు పరిశీలిస్తున్న ఆదర్శ్ సురభి

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలో ఆస్తి పన్నులు పెద్దమొత్తంలో చెల్లించాల్సిన బకాయిదారులపై దృష్టి సారించాలని అధికారులకు, సిబ్బందికి కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి సూచించారు. బుధవారం నగరంలోని పలు ప్రాంతాల్లో పన్నుల వసూళ్ల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. బకాయిదారుల వద్దకు వెళ్లి ప్రస్తుతం ప్రభుత్వం కల్పించిన రాయితీని వివరించి సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ప్రతి డివిజన్‌లో ఎక్కువ బకాయి ఉన్న వారిపై దృష్టి సారించి, వారితో పన్నులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పన్నుల చెల్లింపు, వడ్డీ రాయితీ వినియోగంపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. ఇక ప్రతి దుకాణదారుడు ట్రేడ్ లైసెన్సులు తీసుకునేలా చొరవ చూపాలని, ట్రేడ్ లైసెన్సులు ఉండి రెన్యువల్ చేసుకోకుంటే వెంటనే వారితో రెన్యువల్ చేయించాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ సంపత్‌కుమార్, ఆర్ఓ జి.శ్రీనివాస్, ఆర్ఐలు, బిల్ కలెక్టర్లు ఉన్నారు.

పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు


కూరగాయల పంటను పరిశీలిస్తున్న ఏడీఏ

కామేపల్లి: మండలంలోని కొమ్మినేపల్లి గ్రామంలో పంటలను ఖమ్మం డివిజన్ ఏడీఏ అక్కిరాజు శ్రీనివాసరావు బుధవారం పరిశీలించి రైతులు చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. యాసంగిలో రైతులు కూరగాయల సాగుపై దృష్టి పెట్టాలని, కూరగాయల సాగుతో తక్కువ ఖర్చుతో అధిక లాభాలు ఆర్జించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఏఓ తారాదేవి, ఏఈఓ మున్నీ, రైతు కానుగుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యాయత్నం

నేలకొండపల్లి: మండలంలోని బుద్ధారానికి చెందిన యువకుడు ఏసోబు బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయాన గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కాసేపటికి గుర్తించిన కుటుంబీకులు ఆయన్ను నేలకొండపల్లిలో చికిత్స చేయించాక ఖమ్మం తరలించారు. అయితే, ఆయన ఆత్మహత్యాయత్నానికి కారణాలు తెలియరాలేదు.

రోడ్డు ప్రమాదం

నేలకొండపల్లి: బైక్‌ను కారు ఢీకొట్టిన ఘటనలో ఓ యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని చెరువుమాధారానికి చెందిన పి.మదన్ కుమార్ బుధవారం బైక్‌పై నేలకొండపల్లి వస్తుండగా, కొత్తకొత్తూరు వద్ద కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన మదన్‌ను ఖమ్మం తరలించి, పోలీసులకు ఫిర్యాదు చేశారు.

విద్యార్థినికి అభినందన

ఖమ్మంసహకారనగర్: భారతీయ తపాలా శాఖ నిర్వహించిన ధాయ్ అఖర్ లెటర్ రైటింగ్ క్యాంపెయిన్‌లో భాగంగా ఎన్వెలప్ లెటర్ విభాగంలో త్రివేణి పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని బి.ఆరాధ్య ఖమ్మం సర్కిల్ స్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకోవటంతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం అభినందించారు. గొల్లపూడి వీరేంద్రచౌదరి, రాజేంద్రప్రసాద్, యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ కోత

కామేపల్లి: ముచ్చర్ల 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవీ సాతానిగూడెం ఫీడర్ మరమ్మతుల కారణంగా సాతానిగూడెం, సుక్కితండా, నారాయణపురం, రాజీవ్‌నగర్ గ్రామాలకు గురువారం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

రఘునాథపాలెం: మల్లేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సామగ్రి పంపిణీ చేసినట్లు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పుల్లయ్య, పాఠశాల హెచ్‌ఎం వీరభద్రరావు తెలిపారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ


చెక్కులు పంపిణీ చేస్తున్న అధికారులు

రఘునాథపాలెం: మండలంలోని పలు గ్రామాల్లో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద మంజూరైన చెక్కులను అధికారులు, ప్రజాప్రతినిధులు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపీపీ భూక్యా గౌరి తదితరులు మాట్లాడుతూ మండలంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా 28 చెక్కులు మంజూరు కాగా లబ్ధిదారులకు అందించామన్నారు. కార్యక్రమంలో తాతా రఘురాం, మలీదు జగన్, మాలోత్ లక్ష్మి, దిరిశాల చిన్నవెంకటేశ్వర్లు, కాపా ఆదినారాయణ, కిలారు వెంకటరమణ, వాంకుడోత్ దీపక్, చెరుకూరి పూర్ణచందర్‌రావు, యండపల్లి సత్యం, మేకలచెరువు రాంప్రసాద్, దుంపటి నగేశ్, మాధంశెట్టి హన్మంతరావు, రెంటాల ప్రసాద్, బోయిన వెంకటనర్సయ్య, గాజుల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకోవాలి


నేలకొండపల్లి: వీడ్కోలు కార్యక్రమంలో..

నేలకొండపల్లి: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని వనపర్తి ఏఎస్పీ తేజావత్ రామదాసు సూచించారు. మండలంలోని మంగాపురంతండా ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు బుధవారం వీడ్కోలు సమావేశం నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యతోనే భవిష్యత్ మారుతుందని, ప్రభుత్వం అందించే పథకాలు పొంది ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులు ఆయన్ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గుగులోత్ రామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

కామేపల్లి: పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కామేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శైలా అన్నారు. బుధవారం స్థానిక పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. హెచ్‌ఎం ప్రసంగం అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

పెన్నులు పంపిణీ

తిరుమలాయపాలెం: పది పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థితికి చేరాలని జల్లేపల్లి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం దారా రాజేశ్ అన్నారు. బుధవారం పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించగా హెచ్‌ఎం మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు, పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

అనాథాశ్రమాలకు నిత్యావసరాల వితరణ


నిత్యావసరాలు అందజేస్తున్న విద్యార్థులు

ఖమ్మంరూరల్: మండలంలోని పొన్నేకల్‌లో ఉన్న శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఖమ్మం నగరంలోని ఐదు అనాథాశ్రమాలకు చెందిన 500 మందికి నిత్యావసర వస్తువులు బుధవారం పంపిణీ చేశారు. జాతీయ స్థాయి టెక్నికల్, కల్చరల్ ఫెస్ట్ శ్రీచైతన్య ఉత్సవ్–24లో సామాజిక సేవలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటెలిజెన్స్ డీఎస్పీ రవికుమార్ మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజంలోని మానవ స్థితిగతులపై విద్యార్థులకు అవగాహన కలుగుతుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, డైరెక్టర్ శ్రీవిద్య, ఏఓ బ్రహ్మం, ప్రకాశ్, గోపాలకృష్ణ, సీఈఓ శ్రీనివాస్, ఏఓ వైశాలి, హెచ్‌ఓడీలు డాక్టర్ రాజేశ్, సుదర్శన్, హరిప్రసాద్, కుమార్, భావన, కృష్ణప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజాపాలన తీసుకొచ్చాం..


సెంట్రల్ లైబ్రరీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రులు పొంగులేటి, తుమ్మల తదితరులు

- సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలను నేరుగా కలవొచ్చు..
- మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు
- సిటీ లైబ్రరీ బిల్డింగ్, యూపీహెచ్‌సీ నిర్మాణానికి శంకుస్థాపన

ఖమ్మంవన్‌టౌన్: తమది ప్రజల ప్రభుత్వమని.. ప్రజాపాలన తీసుకొచ్చామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం నగరంలోని పాత డీఈఓ కార్యాలయం వద్ద రూ.1.03 కోట్ల నిధులతో నిర్మించనున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, పాత మున్సిపల్ కార్యాలయం వద్ద 2.80 కోట్ల నిధులతో నిర్మించనున్న నూతన గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రులు మాట్లాడుతూ.. ప్రభుత్వం వచ్చిన తరువాత 31 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, గ్రూప్–1 నుంచి గ్రూప్–4 వరకు నోటిఫికేషన్లు ఇచ్చామని చెప్పారు. సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలను ప్రజలు నేరుగా కలిసి సమస్యలు చెప్పుకోవచ్చని, గత ప్రభుత్వంలో ఈ విధానం లేదన్నారు. విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలతో సిటీ సెంట్రల్ లైబ్రరీ నిర్మిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, బాలసాని లక్ష్మీనారాయణ, కలెక్టర్ వీపీ గౌతమ్, కేఎంసీ కమిషనర్ సురభితోపాటు కమర్తపు మురళి, సాధు రమేశ్‌రెడ్డి, దావా నారాయణరావు, పాశాలపాటి విజయలక్ష్మి, రావర్తి శరత్, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మలీదు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు, గజ్జెల లక్ష్మి, కర్నాటి కృష్ణ, ఆళ్ల అంజిరెడ్డి, మిక్కిలినేని నరేందర్, మందడపు మనోహర్‌రావు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం..

కూసుమంచి: అర్హులైన వారందరికీ రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, తెల్లరేషన్ కార్డులు ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నాయకన్‌గూడెం, గట్టుసింగారం, చేగొమ్మ, చౌటపల్లి గ్రామాల్లో నిర్మించనున్న సీసీ రహదారుల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. గట్టుసింగారానికి చెందిన మాజీ సర్పంచ్ వల్లూరి వెంకటరమణ అనారోగ్యానికి గురికాగా మంత్రి ఆమెను పరామర్శించారు. పాలేరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బత్తుల ఉప్పలయ్య కుమారుడు శ్రీను వివాహానికి హాజరై పట్టు వస్త్రాలు బహూకరించారు. ఆయా కార్యక్రమాల్లో రాయల నాగేశ్వరరావు, మట్టె గురవయ్య, జూకూరి గోపాలరావు, స్వర్ణకుమారి, హఫీజుద్దీన్, రాంరెడ్డి పాల్గొన్నారు.

ఉన్నత స్థాయికి చేరుకోవాలి

ఖమ్మంరూరల్: విద్యార్థులు బాగా చదువుకుని జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని జలగంనగర్ ఉన్నతపాఠశాలలో జరిగిన పాఠశాల వార్షికోత్సవంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం వల్లభిగూడెం కనుంచి మంగళగూడెం వరకు రూ.55 కోట్లతో నిర్మించనున్న రోడ్డు పనులకు, రూ.17 కోట్లతో ఖమ్మం నుంచి పాపటపల్లి వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు విస్తరణ పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. కలెక్టర్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ


చెక్కులు అందజేస్తున్న మంత్రులు

తిరుమలాయపాలెం: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామకృష్ణ, మంగీలాల్, బెల్లం శ్రీనివాస్, రామసహాయం నరేశ్ రెడ్డి, దావా శివరామకృష్ణ, అశోక్ పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకాలు


పాలాభిషేకం చేస్తున్న ఆర్యవైశ్యులు

ఖమ్మంగాంధీచౌక్: రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించటంపై నగర ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో గోళ్ల రాధాకృష్ణమూర్తి, గుమ్మడివెల్లి శ్రీనివాస్, దేవకి శ్రీనివాస్, కల్వకుంట్ల గోపాల్‌రావు, తూములూరి లక్ష్మీనరసింహారావు, నకిరకంటి సతీశ్, వరప్రసాద్, పల్లారావు, చిన్ని కృష్ణారావు, యర్రం బాలగంగాధర తిలక్, మదన్ మోహన్, గెల్లా కృష్ణవేణి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

నేలకొండపల్లిలో..

నేలకొండపల్లి: పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంపై సంఘం నాయకులు మండల కేంద్రంలో బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో తుమ్మా ఉపేందర్, ఎలిగేటి గిరి, సామాల కోటేశ్వరరావు, తుమ్మా వెంకట్రావ్, అప్పారావు, మురళి, వెంకటేశ్, వేణు, సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. కాగా, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుపై వాసవీభవన్ అధ్యక్షుడు వనుమర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు నిర్ణయంపై మారిశెట్టి వెంకటేశ్వరరావు, కె.సత్యనారాయణ, తోట శ్రీను, రామచంద్రరావు హర్షం వ్యక్తం చేశారు.

కూసుమంచిలో..

కూసుమంచి: పద్మశాలి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవటంతో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బుధవారం కూసుమంచిలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో చెన్నా మోహన్‌రావు, లగ్గిశెట్టి వీరబాబు, గుడ్ల కోటయ్య, భాస్కర్, లక్ష్మీనారాయణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణోత్సవాలు


కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

కామేపల్లి: కామేపల్లిలోని సద్గురు అవధూతేంద్ర సరస్వతి స్వామి మందిరంలో శ్రీసీతారామచంద్ర రుక్మిణి సహిత రాధాకృష్ణ కల్యాణోత్సవాలు వైభవంగా జరిగాయి. మందిరం 29వ వార్షికోత్సవం సందర్భంగా వారం రోజులు హరే రామ నామ సంకీర్తన సప్తాహాలు బుధవారం మంగళ హారతితో ముగిశాయి. బలగం భార్గవశర్మ అవధానులు, తుంగతుర్తి రామకృష్ణశాస్త్రి, నరసింహాశర్మ అర్చకుల ఆధ్వర్యాన వైభవంగా స్వామి కల్యాణోత్సవాలు నిర్వహించారు. కాశీ వనాశ్రమానికి చెందిన శ్రీరామానుజదాసు కల్యాణ విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో గొట్టుపర్తి శివాజీ, నాగభూషణరావు, సాయికుమార్, శేశగాని వెంకటేశ్వర్లు, శ్రీనివాసచారి, హనుమంతరావు, నాగయ్య, తహసీల్దార్ సుధాకర్, ఏఓ తారాదేవి, కడవెండి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కవయిత్రి మొల్లమాంబ జయంతి


మొల్లమాంబకు నివాళులర్పిస్తున్న దృశ్యం

ఖమ్మంఅర్బన్: తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా దరిపల్లి వీరబాబు ఆధ్వర్యంలో ఖమ్మంలోని మదర్ థెరిస్సా అనాథ ఆశ్రమంలో బుధవారం అన్నదానం చేశారు. తొలుత కుమ్మరి మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఎస్పీ లిపివేరు జనార్దన్ మాట్లాడుతూ సంస్కృతంలో ఉన్న రామాయణాన్ని సరళమైన తెలుగు భాషలోకి అనువదించారని చెప్పారు. గుమ్మడిదల్ల సుబ్బారావు, దనుకు వేలాద్రి, దరిపల్లి శ్రీనివాస్, కుదురుపాక నరసయ్య, కుదారపు సూరిబాబు, కొత్తపల్లి చలపతిరావు, తీగుళ్ల వెంకటరమణ, తొర్లికొండ నరసింహారావు, గుడిమెట్ల రజిత, దరిపల్లి చంద్రశేఖర్, మొగిచర్ల సైదులు, వెంకటేశ్, రమేశ్, మల్లికార్జునరావు, రామకృష్ణ పాల్గొన్నారు.